# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -80 గురువారం 11-1-2024 పేజీలు -4. వెల రూ.2/-




8లో

## హిందీ నేర్చుకోవద్దని ఎవరూ అనలేదు



## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

తెలంగాణకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం

తొలిసారి అధికారికంగా రేవంత్ పర్యటన

వివరాలు 2లో



## తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ

- మిగతా 2లో పేజీలో

- వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలపై అధ్యయనం
- పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు
- నిరతంర విద్యుత్..గృహజ్యోతిపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి10 **జనవాహిని**

తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా,



విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితిపైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి

ఒక ఎకరం వరకు రైతు బంధు అకౌంట్స్‌లో జమ అయ్యిందని.. 2 ఎకరాల వారికి రైతు బంధు పడుతోందని తెలిపారు. విడుతల వారీగా నిధులు విడుదల చేసి రైతు బంధు ఇస్తామని చెప్పకొచ్చారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు చేయక పోతే బాగుండు అని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు.డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు హామీ గత ప్రభుత్వం ఏమి చేసిందని నిలదీశారు. తాము సంపదని సృష్టిస్తామన్నారు. హైదరాబాద్ లో గతేడాది నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్ ఒప్పందానికి సంబంధించి విక్రమార్క విమర్శలు చేశారు.

## అయోధ్య ప్రతిష్టాపనకు మేము రాం

- బిజెపి రాజకీయం చేయడం మాకు ఇష్టం లేదు

-విస్పష్టంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ



2లో

## అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్

- సంక్రాంతి కూడా జరుపుకోలేని దుస్థితిలో జనం
- మద్యపాన నిషేధం పేరుతో దోపిడీకి తెర జగన్ అప్పుల అప్పారావు..
- ఆయన సినిమా అయిపోయింది
- బొబ్బిలి రా కదలిరా సభలో టిడిపి అధినేత చంద్రబాబు

వివరాలు 2లో





2లో

## చంద్రబాబు పచ్చి మోసగాడు

- పార్టీ కోసం పనిచేసినా పక్కన పెట్టాడు
- ఆస్తులు అమ్ముకుని అహోరాత్రులు కష్టపడ్డా
- జగన్‌తో కేశినేని భేటీ..వైసిపిలో చేరతానని ప్రకటన

## కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే

ఢిల్లీ గుప్పిట నుంచి తెలంగాణను దక్కించుకోవాలి

కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం

పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి

వరంగల్ సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్







హైదరాబాద్,జనవరి10 **జనవాహిని**

ఢిల్లీ చేతుల్లోకి వెళ్లిన తెలంగాణను మళ్లీ మన గుప్పిట్లోకి తెచ్చుకోవాల్సి ఉందని, అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడమే మార్గమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాల్సి ఉందన్నారు. కొన్ని తప్పిదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ వెళ్ళింది. మన తెలంగాణ మన చేతుల్లోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. తెలంగాణ గళం, బలం డిల్లీలో వినిపించాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వరంగల్

- మిగతా 2లో పేజీలో



## తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్

### గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో మోడీ

గాంధీనగర్,జనవరి10 **జనవాహిని**

భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024'లో ప్రధాని పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయీద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్-యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా, సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా

- మిగతా 2లో పేజీలో

# తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ



(మొదటి పేజి తరువాయి)

రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్ట్రాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి?

, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే

(మొదటి పేజి తరువాయి)

పార్లమెంట్ సమీక్ష సమావేశం 8వ రోజు తిరిగి ప్రారంభమైంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస రెడ్డి, మధు సుధనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.సమావేశానికి లేటుగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వచ్చారు. ఈ క్రమంలోనే వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ చురకలు అంటించారు. అసెంబ్లీకీ లేటే, మీటింగ్‌కు లేటేనా అని ప్రశ్నించారు. ఇక ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాము. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. ఇప్పుడు మళ్లీ మనం పట్టు సాధిస్తేనే మనగలుగుతామని అన్నారు. స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించారు. లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు. వాగ్దానాలను నిలుపుకునే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉండదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది. అధికారంలోకి వచ్చిన తెల్లారినుంచే హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా కాలాయపన చేస్తున్నది. కాంగ్రెస్ నెల రోజుల పాలనా పోకడలే అందుకు సాక్ష్యం. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో అప్పుడే అసహనం ప్రారంభమైంది. హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఆ దిశగా బీఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు.

ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని కేటీఆర్ అన్నారు. ఉద్యమంలో గట్టిగా పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని చెప్పారు. రెండుమూడు నెలలకోసారి అన్ని స్థాయిల కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్థిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలం లోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. 'తెలంగాణ గళం బీఆర్ఎస్. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే. బీఆర్ఎస్ వేయబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదాం. తెలంగాణ సాధించిన ఘనతకు, వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. ఉద్యమ స్ఫూర్తిని, నిన్నటిదాకా సాధించిన ప్రగతిని తిరిగి నిలబెట్టుకుందాం. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం' అని పిలుపునిచ్చారు.



# తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్



(మొదటి పేజి తరువాయి)

భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశిరచుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించిందని అన్నారు. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు. భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.

'భారతీయులు ఎక్కువగా 'మోదీ హైతో ముమ్‌కిన్ హై'అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. దానికి నేను చెప్పే సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పానని తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

హైదరాబాద్,జనవరి10: తెలంగాణలో అధికారం చేపట్టాక పాలనలో దూకుడు మొదలు పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి పారిశ్రామిక విధానంలోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించారు. అలాగే పెట్టుబడులపై దృష్టి సారించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక, ఐటీ విధానాలపై కసరత్తు చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి... దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా సిఎంవో విడుదల చేసింది. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆయన పర్యటిస్తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు.

దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించ నున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. దావోస్‌లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది.

వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో దావోస్‌లో జరగనున్న సదస్సుకు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. వాళ్లతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల వ్యవహారాల విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మీడియా ప్రతినిధి కర్రి శ్రీరామ్, ముఖ్య భద్రతాధికారి తస్ఫీర్ ఇక్బాల్, ఉదయ సింహ, గుమ్మి చక్రవర్తి వెళ్తున్నారు. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే చర్చల్లో తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంపై అంతర్జాతీయ వ్యాపార సంస్థల ప్రతినిధులతో మాట్లాడనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. గత ఏడాది జనవరి మూడో వారంలో చివరి డబ్ల్యూఈఎఫ్ పర్యటన జరగగా... అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని బృందం హాజరైంది. ఆ సమయంలో..కేటీఆర్ సుమారు రూ.21వేల కోట్ల పెట్టుబడులను పొందినట్లు సమాచారం.

ఈ ఏడాది తెలంగాణలో విదేశీ కంపెనీలు పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం చర్చలు జరపనుంది. విదేశీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ఈ బృందం వివిధ కంపెనీల ప్రతినిధులకు వివరించనుంది.

ఐటీ, ఫార్మా, బయో, ఏరోస్పేస్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాల్లో అవలంబిస్తున్న విధానాలు, విదేశీ పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యత వంటి అంశాల గురించి వివరించ నున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## అయోధ్య ప్రతిష్టాపనకు మేము రాం

న్యూఢిల్లీ,జనవరి10 అయోధ్యలో రామ మందిర్ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. ఏఐసీసీ ఛీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, అదిర్ రంజన్ చౌదరి హాజరు కావడం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. నిర్మాణాలు పూర్తికాకుండానే రాజకీయ లబ్ది కోసమే రామ్ మందిర్ ప్రారంభిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ది కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. కోట్లాది మంది సెంటిమెంట్‌ను తాము గౌరవిస్తాం.. అయోధ్యపై రాజకీయాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాముడిని దేశంలో లక్షలాది మంది పూజిస్తారు. కానీ మతం అనేది వ్యక్తిగత విషయం. కానీ ఆర్ఎస్ఎస్ , బీజేపీ చాలాకాలంగా అయోధ్యలోని ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా తయారు చేశారని ఆరోపించారు. అసంపూర్తిగా నిర్మించిన అయోధ్యను బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రారంభించడం ఎన్నికల లబ్దికోసమే ముందు ప్రారంభిస్తున్నారని స్పష్టమవుతోంది. అయితే తాము 2019 సుప్రీంకోర్టుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 22న ప్రారంభం కానున్న అయోధ్య రామ మందిర్ ప్రారంభానికి హాజరుకావాల్సిందిగా మల్లికార్జున ఖర్గే, సోనియ గాంధీ, అధిర్ రంజన్ చౌదరికి ఆహ్వానం అందింది. ఈ క్రమంలో హాజరుకావడం లేదని ప్రకటించింది. అది భాజపా, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే. ఈ ఆహ్వానాన్ని వారు తిరస్కరించారని కాంగ్రెస్ తెలిపింది.

## 400 స్థానాల్లో విజయమే లక్ష్యంగా భాజపా ఎన్నికల కార్యాచరణ




దిల్లీ: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) ఆశిస్తోంది. ఇందుకోసం కార్యాచరణను సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉండగా.. 400 చోట్ల విజయాన్ని పార్టీ నిర్దేశించుకుంది. దీనికి సంబంధించి ప్రధాన కార్యదర్శులతో భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ చేరికల కమిటీ బాధ్యతలను ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేకు అప్పగించారు.ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సిట్టింగ్ ఎంపీలను భాజపాలో చేర్చుకోవడం, గత ఎన్నికల్లో ఓటమిపాలైన స్థానాల్లో విజయంపై ఈ కమిటీ దృష్టి సారిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. భాజపా ప్రచార కార్యక్రమాలను మరో కీలక నేత సునీల్ బన్సల్ పర్యవేక్షించనున్నారు. గతేడాది నవంబరులో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు చోట్ల భాజపా భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. ఈ దఫా సార్వత్రిక ఎన్నికల్లో 50 శాతం ఓటు బ్యాంకును సాధించడంతోపాటు 400 స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని అధిష్టానం దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 436 స్థానాల్లో పోటీ చేసి.. 303 స్థానాల్లో విజయం సాధించింది. ఈ సారి అంతకంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని పార్టీ ఆశిస్తోంది.భాజపా తొలి విడత జాబితాను ఈ నెల చివరి వారంలో విడుదల చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఎప్పటిలానే మొదట ప్రకటించే లిస్ట్‌లో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతోపాటు మరి కొంతమంది కీలక నేతలను అభ్యర్థులుగా ఖరారు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## చంద్రబాబు పచ్చి మోసగాడు

అమరావతి,జనవరి10 :సొంత వ్యాపారాల కంటే టీడీపీ కోసమే ఎక్కువగా పని చేశానని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎంతో మంది చెప్పినా పట్టించుకోకుండా, తెలుగుదేశం పార్టీలోనే కొనసాగానని కేశినేని నాని తెలిపారు. ఇన్ని రోజులు టీడీపీ కోసం, ప్రజల కోసం ఎంతో చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందని.. టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు అని కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పంచాయితీ, జెడ్పీటీసీ, ఎంపిటీసీ, కార్పోరేషన్, జనరల్ ఎలక్షన్ ల ఖర్చులు తానే భరించినా, అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయని చెప్పారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో కేశినేని నాని బుధవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. కేశినేని నాని వెంట ఆయన కుమార్తె శ్వేత కూడా ఉన్నారు.

సీఎం జగన్ తో భేటీ ముగిసన అనంతరం ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడారు. టీడీపీకి తన రాజీనామా పొందిన తరువాత వైసీపీలో చేరతానని స్పష్టం చేశారు. టీడీపీలో ఇంక అవమానాలు భరించలేకనే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నేతల నుంచి ఎన్ని అవమానాలు ఎదురైనా తట్టుకుని నిలబడ్డానని, చంద్రబాబు పచ్చి మోసగాడు అని ప్రపంచానికి తెలుసు, కానీ ఈ స్థాయిలో మోసం చేస్తాడని ఊహించలేదన్నారు. రాబిన్ శర్మ టీమ్ మన పార్టీకి ఎన్నికల్లో 5 కంటే ఎక్కువ సీట్లు రావని చెప్పారని.. కానీ ఆ రిపోర్ట్ బయటకు రావొద్దని తనకు సూచించినట్లు కేశినేని నాని వెల్లడించారు. ఓ వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి తనను ఉద్దేశపూర్వకంగానే తిట్టించారంటూ మండిపడ్డారు. చెప్పుతో నన్ను కొడతారని ఆ వ్యక్తి తీవ్ర వ్యాఖ్యలు చేస్తే సైతం పార్టీ నుంచి కనీసం స్పందన లేదన్నారు.

## అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్

బొబ్బిలి,జనవరి10 రాష్ట్రంలో అన్ని రంగాలను సీఎం జగన్ రివర్స్ గేర్‌లో పెట్టారని.. ఆయన మాత్రం దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారని తెదేపా అధినేత చంద్రబాబు దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలు సంక్రాంతి పండగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు పండగ సమయంలో ఉచితంగా సరకులిచ్చామని గుర్తుచేశారు. తమ హయాంలో పేదల కోసం అన్న క్యాంటీన్‌లను తీసుకొచ్చి రూ.5కే పేదల కడుపు నింపామని చెప్పారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని వైకాపా ప్రభుత్వం దోచుకుంటోంది. అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధమని జగన్ చెప్పారు. నిషేధం చేయకపోతే ఓట్లు అడగనన్నారు. ఇవాళ అనేక రకాల మద్యం తీసుకొచ్చి పేదలను దోచుకుంటున్నారు. జగన్ అప్పుల పాపారావు.. విపరీతంగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారు. పిల్లలకు దాన్ని అలవాటు చేశారు. గంజాయి నిర్మూలనపై ఒక్క రోజైనా సీఎం సమీక్ష నిర్వహించారా అని నిలదీసారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇప్పుడు కరెంటు రాదు.. ?

ధరలు మాత్రం పెరుగుతూనే ఉంటాయి. తెదేపా తప్పకుండా అధికారంలోకి వస్తుంది.. ఛార్జీలు తగ్గిస్తాం. సౌర, పవన విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. వినూత్న ఆలోచనలు, పద్ధతులతో ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల భృతి చెల్లిస్తాం. జగన్ చెప్పేవన్నీ అసత్యాలే. అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.3వేల ఇస్తామని.. జగన్ మాట తప్పారు. 2019లో తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి నుంచే రూ.3వేలు ఇచ్చేవాళ్లం.

వైకాపాకు ఓటేస్తే మళ్లీ అందరినీ బానిసలుగా మారుస్తారని చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు. రా.. కదలిరా నినాదం ఐదు కోట్ల మంది ఆంధ్రుల కోసం అని చెప్పారు. తెలుగు ప్రజలు ఐటీలో తలెత్తుకొని తిరిగేలా చేసిన ఘనత టీడీపీది అని అన్నారు. తనకు కష్టం వస్తే 90 దేశాలు స్పందించాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రమంతా అన్నా క్యాంటిన్లు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన చెత్త ప్రభుత్వం వైసీపీ అంటూ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలు పెరగవన్నారు. జగన్ అంటే అప్పుల అప్పారావంటూ వ్యాఖ్యలు చేశారు.

# విద్యార్థుల్లో నిత్య ప్రమాణాలు మెరుగుపరచాలి

– టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి







వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్):విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మార్చిలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించాలని కలెక్టడ్ తెలిపారు. ప్రణాళికాబద్ధంగా విద్యా బోధనతో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. గతంలో పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత శాతం తక్కువగా రావడానికి గల కారణాలు అన్వేషిస్తూ, మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తలచుకుంటే నాణ్యమైన విద్యతోపాటు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేసుకోవాలని కలెక్టర్ డీఈఓ కు సూచించారు. పరీక్షలు పకడ్బందీగా, కఠినంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. పరీక్షల సమయంలో మండలాల అధికారులను విధుల్లో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ అవగాహన సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిసిఇబి చైర్మన్ అనంత రెడ్డి, ఏసిజిఇ రామ్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సింగరేణి నూతన సంవత్సర(2024) క్యాలెండర్ ను ఆర్జీ–3 జి. ఎం శ్రీ ఎన్.సుధాకర రావు, ఏ.పీ. ఏ జీ.ఎం శ్రీ కే . వెంకటేశ్వర్లు పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్). బుధవారము జీ ఎం. కార్యలయము నందు జరిగిన కార్యక్రమము లో ఆవిష్కరించారు. ఈ సందర్భముగా జీ . ఎం లు గమాట్లాడుతూ ఈ క్యాలెండర్ లను రామగుండం ఏరియా–3 మరియు ఏ.పీ. ఏ ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ కార్యలయములలో పని చేయు అధికారులకు, ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థ సాదించిన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పచ్చదనం, ఉద్యోగుల సంక్షేమం, సింగరేణిలో ఉన్నటువంటి అత్యాధునిక యంత్రాల ఫోటోలతో రూపొందించిన క్యాలెండర్ ద్వారా మన సంస్థ సాదిస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్. వో. టు. జీ.ఎం,జీ.రఘుపతి, ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దిన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్యవరణ అధికారికి పీ.రాజ రెడ్డి, నాణ్యత అధికారి బీ.వి. సత్య నారాయణ, లతో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు ,ఉద్యోగులు పాల్గోన్నారు.

## దళిత బంధు సాధన కోసం దండయాత్ర

కలెక్టరేట్ ముట్టడించిన లబ్దిదారులు - కలెక్టర్ కు వినతి పత్రం అందజేత





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్):వికారాబాద్ జిల్లా దళిత బంధు సాధన సమితి మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద రెండవ దశలో ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే నిధులను విడుదల చేసి వెంటనే ఇవ్వాలని భారీ ఎత్తున 1000 మందితో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీన ఎరన్ పల్లి శ్రీనివాస్, సలహాదారులు రామన్న మాదిగ, పెంటయ్య, దేవినోనిగూడా వెంకటయ్య, నర్సింలు, కో కన్వీనర్లు దత్తు, డప్పు శ్రీనివాస్, బిచ్చయ్య, వెంకటయ్య, చౌడపూర్ అశోక్‌లి మాట్లాడుతూ దళితుల కు గత 75 సంవత్సరాల నుండి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన వారి కోసం దళిత బంధు పథకాన్ని అమలు చేస్తే దానిని వెనకకు నొక్కుతూ నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఇప్పటికీ ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా జీవిస్తున్న పేద వర్గాలకు ఇస్తున్న సంక్షేమ పథకాన్ని రద్దు చేయాలని ప్రయత్నిస్తున్న విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయమై ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి జిల్లా నాయకులు “హనుమంతు, మంచన్పల్లి సత్తయ్య, వెంకట్ రాములు, కులక్చర్ల ఆనంద్ మరియు పరిగి, కొడంగల్, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున లబ్ధిదారులు హాజరు కావడం జరిగింది.

## ఆడపిల్లల్ని రక్షించవలసిన బాధ్యత అందరిది

– విద్యాభివృద్ధి తో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్):మహిళ, శిశు, వికలాం గుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీ మహిళ సాధికారత కేంద్రం ద్వారా స్థానిక వికారాబాద్ పట్టణంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో భాగంగా బాలికలందరికీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ బలరాం గారు మాట్లాడుతూ బాలహక్కులు మరియు మహిళా హక్కులు వారి చట్టాల గురించి వివరించడం జరిగింది అలాగే ఆడపిల్లల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారిని విద్య పరంగా అభివృద్ధి చేయాలని అన్ని రంగాల్లో ముందు ఉండాలని చెప్పారు అలాగే మీకు ఎటువంటి సమస్యలు ఉన్న బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567, దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326 నంబర్లను సంప్రదించగలరని కోరారు. ఇంకా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ వైస్ ప్రిన్సిపాల్ సబిహ సుల్తానా మాట్లాడుతూ మేము ప్రభుత్వ పథకాలను మరియు హెల్ప్ లైన్ నెంబర్లను వినియోగిస్తాము అలాగే మా పిల్లలందరూ ప్రభుత్వ అందించే పథకాలను వినియోగించుకునే విధంగా బాలికలకు బాలికలను ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం బ్లైండర్ స్పెషలిస్ట్ , శ్రీమతి వరలక్ష్మి గార్లు , బాబు గారు, రాందాస్ గారు కేజీబీవీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కష్టం మిల్లింగ్ రైస్ జనవరి 31 వరకు ఎఫ్సీఐకి చేరాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్) :కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) జనవరి 31 వ తేదీలోపు వంద శాతం ఎఫ్.సి.ఐ కి చేరవేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రైస్ మిల్లర్లకు సూచించారు.బుధవారం యాలాల్ మండలం లోని బాలాజీ, వెంకట పద్మావతి రైస్ మిల్స్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజువారి లక్ష్యానికి అనుగుణంగా రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్ ను ఎఫ్సిఐ కి చేరవేసేలా చూడాలని రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం స్టాక్, గన్ని బ్యాగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త లు

# చెంచుల జీవనోపాధి కోసం ప్రణాళికలు

జన్ ధన్ బ్యాంకు ద్వారా రుణాలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్):చెంచుల జీవనోపాధి కొరకు మెరుగైన వసతుల కల్పన కల్పించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారుజన్ మన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా చెంచు కుటుంబాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 11 పనుల అమలు తీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన చెంచులకు మెరుగైన జీవనోపాధి కల్పన కొరకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందులో భాగంగా ఆధార్ కార్డు లేని వారికి వెంటనే ఎన్రోల్మెంట్ చేయాలని, తహసిల్దార్ కార్యాలయాల ద్వారా వారికి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరి పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేయించి ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ క్రింద ప్రతి చెంచు కుటుంబానికి హెల్త్ కార్డులతో పాటు పి యం జన్ ధన్ పథకం క్రింద బ్యాంకు ఖాతాలతో పాటు పంట రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ భూముల క్రమబద్దీకరణ కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని అన్నారు. నల్ల కనెక్షన్లు లేని వారిని గుర్తించి ఆవాసాల వారిగా అన్ని గృహాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని సూచించారు. చెంచు కుటుంబాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన అన్ని పథకాలు అమలయ్యేలా రెండు రోజులలో అధికారులు పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 15న భారత ప్రధానమంత్రి చెంచుల అభివృద్ధి కొరకు ఎంపికైన జిల్లాల అధికారులతో మాట్లాడనున్నారని అధికారం అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారుఈ సమావేశంలో వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, వైద్యాధికారి పాల్వాన్ కుమార్, తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నాయకుల సమావేశం




( జనవాహిణి. బ్యూరో చిట్యాలబాబు )ఉమ్మడి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో బిఎస్పి ని బలోపేతం చేయడానికి ఇన్చార్జి దాసరి ఉషా గారు సమావేశానికి హాజరవడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునివ్వడమైనది రానున్న పార్లమెంట్ ఎలక్షన్ లో కరీంనగర్ ఎంపీ గెలవాలని నియోజకవర్గ స్థాయిలో నాయకులను ప్రచారం చేయాలని చెప్పడమైనది కేంద్ర ప్రభుత్వం బిజెపిని ఓడించాలి బెహన్జీ మాయావతి గారిని ప్రధానిగా చేయాలని కరీంనగర్ ఎంపీ బి ఎస్ పి నుండి గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరడమైనది కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి డేగల వెంకటేష్ జిల్లా మహిళా కన్వీనర్ పులి నీరజ జిల్లా నాయకుడు చిట్యాల శ్రీనివాస్ నియోజకవర్గం ఇన్చార్జి ఎనగందుల శంకర్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు నియోజకవర్గ మహిళా కన్వీనర్ పందిపెల్లి రమాదేవి ప్రధాన కార్యదర్శి తోందుర్ సాయి తేజ మైల తిరుపతి సీనియర్ నాయకులు మారపల్లి తిరుపతి బోయిన్ బాబు మండల నాయకులు జేరిపోతుల రాజు బుస మల్ల రాజు రాయికుంట రమేష్ రుద్రారం శరత్ వరుణ్ కృష్ణ పాల్గొన్నారు

# హుస్నాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఇఓలు, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం



సిద్దిపేట :(జనవాహిణి బ్యూరో చిట్యాల బాబు ) హుస్నాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఇఓలు, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించి నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధియే తన ప్రథమ ప్రాధాన్యత అని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. మీ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.. ప్రజలతో అధికారులు మర్యాదపూర్వకంగా మెలగాలని చేసే పనిలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించెనని హెచ్చరించారు.. ఈ నియోజకవర్గ మూడు జిల్లాలతో కూడి ఉన్నది నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసిమెలిసి పనిచేయాలన్నది నా సిద్ధాంతమని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు పేర్కొన్నారు..ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించనని ప్రజా పాలన కార్యక్రమం తర్వాత జనరల్ పిటీషన్స్ తగ్గాయన్నారు.. మంజూరు అయినా పనులు, వాటిలో ఇప్పటికి ప్రారంభం కాని పనులు, ప్రారంభమై వివిధ స్థాయిలో ఉన్న పనుల వివరాలను తెలపాలని అధికారులను ఆదేశించారు... ఈనెల 20 తారీకు నాడు మరొకసారి అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి పనుల వివరాలపై సమీక్షిస్తాను. ఈ లోపు పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు..

నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను కేటాయించిందని వాటితో ప్రజలకు అత్యవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుదామని తెలిపారు..వాటికి ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వాటి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు.. వివిధ గ్రామాలను కలిపే రోడ్లు, హై లెవెల్ బ్రిడ్జిలు, బీటీ రోడ్ రెన్యువల్, విద్యుత్ అవసరాలు, తదితర అన్ని వివరాలను సేకరించాలన్నారు..

నియోజకవర్గ పరిధిలోని 305 ఆవాసాలలో రాబోయే ఎండాకాలంలో ఎలాంటి త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో పాటు తాసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల విధానాలు వేరువేరుగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని కూడా అధికారులు సేకరించి అభివృద్ధికి ఉపయోగించాలన్నారు.. విద్యార్థి నాయకునిగా పనిచేసినందున నాకు విద్య వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ ఉంది.

మండల స్థాయి అధికారులు మండలంలోని అన్ని రకాల గురుకుల విద్యా సంస్థలు, వసతి గృహాలను, మోడల్ స్కూల్ లను విజిట్ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వసతి మరియు ఎడ్యుకేషన్ క్వాలిటీ ని పరిశీలించాలని సూచించారు... మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన నిర్మాణ ప్రగతి వివరాలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి గారు అధికారులను ఆదేశించారు..

నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని తహసిల్దార్ లు వివాదాస్పద భూముల వివరాలు, భూ రిజిస్ట్రేషన్ల వివరాలు అందించాలి. ప్రజలకు అందించే వివిధ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించాలన్నరు..

రవాణా శాఖ వారు నియోజకవర్గంలోని ప్రజలకు హుస్నాబాద్ లోనే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే ఏర్పాటు చేయాలని మున్సిపల్ , ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని నేషనల్ హైవే నిర్మాణం సందర్భంగా ప్రమాదంలో చనిపోయిన వారి వివరాలు అందించాలని తెలిపారు..

నిరంతరం ప్రజల కోసం కష్టపడి పనిచేసే దానిలో ఉన్న తృప్తి దేనిలో ఉండదు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు మంచివారు.

మొదటి తారీకే జీతాలు వచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డిఓ బెన్ సాలెం మరియు హనుమకొండ, హుజురాబాద్ ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

-ఫిబ్రవరి చివరికల్లా పూర్తి కావాలి

-అంగన్వాడీ, మహిళ భవనాలు కూడా పూర్తి చేయాలి

-ఇంజనీర్లకు జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనవాహిని న్యూస్): వికారాబాద్ జిల్లా లో నిర్మాణంలో ఉన్న పనులు ఫిబ్రవరి చివరిలోగా జడ్పీ నూతన భవనం నిర్మాణం పూర్తి అయ్యేలా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అధికారులకు ఆదేశించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 10 కోట్లతో నిర్మిస్తున్న జడ్పీ భవన నిర్మాణ పనులపై జడ్పీలో పీఆర్ ఇంజినీర్లతో సమీక్షించారు. ఫిబ్రవరి చివరిలో వందశాతం పనులు పూర్తికావాలని సూచించారు. అలాగే జిల్లాలో మంజూరైన అంగన్వాడీ, డ్వాక్రా భవనాల నిర్మాణాలు కూడా త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జడ్పీ అతిథి గృహాల నిర్మాణాలు పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత కాలవ్యవదిలో పూర్తి చేయాలన్నారు. పాత ఎంపీడీఓ కార్యాలయాల మరమ్మతులు కూడా కంప్లీట్ చేయాలని ఇది వరకే సూచించామని గుర్తు చేశారు. పనుల్లో నాణ్యత పాటించకుంటే గుత్తేదార్లపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జడ్పీ సీఈఓ జానకీరెడ్డి, డిప్యూటీ సీఈఓ శుభాషిణి, పీఆర్ ఈఈ ఉమేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ బాబు, డీఈఈలు పాల్గొన్నారు.

# మాదిగ జర్నలిస్టు ఫోరం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక



సంగారెడ్డి జిల్లా జనవరి 10 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)– బీసంగారెడ్డి లోని మంజీరా హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ డి.అశోక్ అధ్యక్షతన ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఎం విజయ్ కుమార్ (నారాయణఖేడ్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇందూరు కృష్ణ (అందోల్) మరియు ఉపాధ్యక్షులు కోశాధికారులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి జర్నలిస్టు సమస్యల పైన ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీలను వేయాలని ఆదేశించిన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా లోని సిద్దిపేట్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలను నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే ఐక్యమత్యంతో ఉండి జర్నలిస్టు సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు, మాణిక్యం, జంగయ్య, రమేష్, రాజు, దేవదాస్, భాస్కర్, బాలరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ టూర్



పటాన్చెరు జనవరి 10 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్)– బీసంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ టూర్ లో భాగంగాఈరోజు మొదటిరోజు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని యశ్వంత్ పుర అగ్రికల్చర్ మార్కెట్ ను పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలోని బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులతో సమావేశమై మార్కెట్లో చేపడుతున్న విధి విధానాలు, సంస్కరణలపై అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల స్థావరాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) జనవరి 10 మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రం లోని చిన్నయిపల్లి గ్రామపంచాయతీ యందు గల చెంచుల గుడిసెలు వారు ఉండే పరిస్థితులపై మరియు ప్రభుత్వం నుండి వారికి వచ్చే పథకాలగురించి వాటిని వినియోగించుకోవాలని అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గారు చర్చించడం జరిగినది .అంతేగాక చెంచుల స్థితి గతులపై వారి పిల్లలు చదువుతున్నారా లేదా ఐటీడీఏ నుండి వారికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు మీ స్కూలు కూడా ఉంటుంది ఎవ్వరు కూడా బొంబాయి గాని గుంపు మేస్త్రిల దగ్గర గాని పనిచేయకూడదు ప్రభుత్వం వారికి అనేక సదుపాయాలు కల్పిస్తుందని ప్రత్యేకంగా చెంచుల కొరకు షెడ్డును నిర్మించి ఆయా రకాలైన ఉపాధి కొరకు ఇట్టి షెడ్డుని వాడుకోవాలని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్క చెంచులకు పక్కా ఇల్లు నిర్మిస్తామని దీనిపై ఎటువంటి సందేహము లేదు అని చెప్పుకొచ్చారు ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శత్రునాయక్ గండీడు మండల ఎంపీడీవో శంకర్ నాయక్ మహమ్మదాబాద్ ఎమ్మార్వో యేసయ్య మరియు ఆర్ ఐ యాదయ్య మరియు స్థానిక సర్పంచ్ మధులత ఎంపీటీసీ వెంకట్ రాములు మాజీ ఎంపీపీ గండీడు శాంతి రంగానాయక్ గ్రామ సెక్రెటరీ ఆంజనేయులు అధికారులు ఇట్టి కార్యక్రమానికి విచ్చేసినారు

# సంక్రాంతి కి మహిళలకు చీరెల పంపిణీ..



నంద్యాల ప్రతినిధి. జనవరి 10. జనవాహిణి న్యూస్.నంద్యాల నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ కు మహిళలకు చీరెలు పంపిణీ చేయడానికి నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సిద్ధమయ్యారు. నంద్యాల, గొస్పాడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో 10వేల మంది పేదలకు అభిరుచి సేవా సొసైటీ అధ్వర్యంలో చీరెలు పంపిణీ చేయడానికి సిద్ధం అయ్యారు. నంద్యాలలో సేవచేయడానికి ఎందరో మహానుభావులు వున్నారు. స్వచ్ఛంద సంస్థలు అన్నదానం, విద్యార్థులకు కావాల్సిన వస్తువులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా అభిరుచి మదు క్రిస్మస్ పండుగకు పాస్టర్లకు బట్టలు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, సాయిబాబా నగర్ లో నిర్వహించే ఉరుసు కు ఆర్థిక సహాయం అందించేవారు. అలాగే ప్రతి సంక్రాంతి పండుగకు మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్నారు. రెండురోజుల క్రితం విశ్వహిందూ పరిషత్ సమావేశ భవనానికి లక్షరూపాయలు విరాళం అందించారు.

# ఘనంగా లూయీ బ్రెయిలీ వారోత్సవాలు



నంద్యాల ప్రతినిధి. జనవరి 10. జనవాహిణి న్యూస్.నంద్యాల జిల్లా విజువల్లి చాలెంజ్డ్ (అంధుల) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ లూక్స్ అంధుల పాఠశాలలో అంధుల లిపిని కనుగొన్న లూయీ బ్రెయిలీ జన్మదిన వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.నంద్యాల జిల్లా అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి అతిథులుగా పాల్గొని లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి సౌజన్యంతో 50 మంది కి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బ్రెయిలీ లిపి లో నూతన క్యాలెండర్ ని సంఘం నాయకులు, అతిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ కర్నూలు నంద్యాల జిల్లా ల అధ్యక్షులు ఓబులేసు వీరేష్ మాట్లాడుతూ అందులో ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలను ప్రస్తావించారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పెన్షన్ 6000 కు పెంచాలని, అంత్యోదయ కార్డులు పునరుద్ధరించాలని, ఉద్యోగులకు కార్యాలయాలలో సహ ఉద్యోగులు, అధికారులు సహకరించాలని, దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున అంధుల సంక్షేమానికి తమ సహకారం కొనసాగిస్తామని, అదేవిధంగా వారి యొక్క హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి మద్దతు తెలిపి వెంట నిలుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కొంతమందికి అవసరమైన వారికి బ్లైండ్ కర్రలు, క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి క్రికెట్ బహుమతులు, మధుర స్వీట్స్ అధినేత లింగారెడ్డి క్రికెట్ బ్యాట్లు, మిఠాయిలు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి నంది పైపుల కంపెనీ తరపున భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజువల్లి ఛాలెంజ్ డ్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, కర్నూలు జిల్లా సంఘం అధ్యక్షులు వీరేష్, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దండే దస్తగిరి, ప్రసాద్ రెడ్డి,ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్, సెయింట్ లూక్స్ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, మధుర స్వీట్స్ అధినేత లింగారెడ్డి, అంధ ఉద్యోగుల సంఘం మహిళ విభాగం కార్యదర్శి మంజుల, యువజన విభాగం కార్యదర్శి లింగస్వామి, అధిక సంఖ్యలో ఉద్యోగాలలో స్థిరపడిన అంధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు అందజేస్తున్న అతిథులుబ్రెయిలీ లిపిలో నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు, అతిథులు.

# వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రయత్నాలు

## విద్యార్థి దశ నుంచే పార్టీతో ప్రయాణం పార్టీ అగ్రనేతల దృష్టిలో పేరు

### తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర





హన్మకొండ ప్రతినిధి
డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ గా ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. నాన్ పొలిటికల్ జేఏసీ, మెడికల్ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా స్వరాష్ట్ర సాధన కోసం పోరుబాటపట్టారు. విస్తృతంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని కేసులు పెట్టినా భయపడకుండా,అనేక సార్లు పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. మరెన్నోసార్లు అరెస్టు అయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ వద్ద పోలీసుల డమ్మీ బుల్లెట్ల వర్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలా ఎన్ని నిర్బంధాలు ఎదురైనా.. వెనకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జేఏసీ నాయకుడిగా పెరుమాండ్ల రామకృష్ణ ముందుకు సాగారు. ఆ తర్వాత స్వరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేశారు. 2016లో గాంధీ ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టు ఉద్యోగానికి రాజీనామా చేశారు. హన్మకొండలో పేదలకు సేవ చేయటమే లక్ష్యంగా ఆస్పత్రి నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలపై కార్యక్రమాలు చేపట్టి ఎన్ని కేసులు పెట్టినా భయపడకుండా ప్రజల్లోకి వెళ్లారు. 2007 నుంచి ఫిజియోథెరపి డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ గా కొనసాగుతున్న రామకృష్ణకు అన్నివర్గాల ప్రజలతోనూ సత్సంబంధాలు ఉన్నాయి. ఈ అంశాలన్నీ తనకు కలిసివస్తాయన్న ధీమాలో ఉన్న ఆయన.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపి స్థానం నుంచి టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# సమాజం పట్ల అంకిత భావం...! సేవ భావం పట్ల దృఢ సంకల్పం...!

### చిలువేరు సమ్మి గౌడ్

**ఐకేపీ వివోఏ లకు ఏకరూప దుస్తులతో పాటు సంక్రాంతి కానుకగా సమ్మిగౌడ్ చేతుల మీదుగా చీరలు పంపిణీ**

**23 సంవత్సరం లనుండి మమ్మల్ని గుర్తించిన ఏకైక నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్- తీగల సునీత వివోఏ మండల అధ్యక్షురాలు**

**సమ్మిగౌడ్ చేసే సేవలు ప్రజలు గుర్తిస్తారు- మాజీ పిఎసిఎస్ చైర్మెన్ బండారు వెంకన్న**

**తనకున్న దానిలో సమాజానికి పంచడం దేవుడిచ్చిన వరం - తేరాల భద్రం**

**ప్రతీ సంఘానికి గుర్తించి సహాయం అందించటం సమ్మిగౌడ్ కే సాధ్యం- పద్మశాలి మండల అధ్యక్షులు సామల నర్సయ్య**

**వివోఏ ల సమస్యలను ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దల తో కలిసి స్థానిక ఎమ్మెల్యే ,మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సమ్మిగౌడ్**



కేసముద్రం/ కేసముద్రం మండల కేంద్రం లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాల ఐకేపీ వివోఏ లకు ఏకరూప దుస్తులతో పాటు సంక్రాంతి కానుకగా గోపా డివిజన్ అధ్యక్షులు,కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మిగౌడ్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా

కేసముద్రం వివోఎ ల మండల అధ్యక్షులు తీగల సునీత మాట్లాడుతూ ఐకెపి వివోఎగా 23 సంవత్సరాల నుండి స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తున్నాం కానీ, సంఘాన్ని గ్రూపుగా చేసి 20 సంవత్సరాల లో 20 లక్షల బ్యాంక్ లింకేజీ రుణము చెల్లించ గల స్థాయికి తీసుకెళ్లాము, కానీ స్వయం సహాయక సంఘాన్ని నడిపించే క్షేత్రస్థాయి వివోఏకి ఏ ప్రభుత్వం కూడా గుర్తించలేదు ,గుర్తించినప్పటికీ 3900 /- రూపాయల వేతనంతో జీవనం కొనసాగిస్తా ఉన్నాం. అంతేకాకుండా 23 సంవత్సరాల కాలంలో వివోఏలను గుర్తించి కేసముద్రం మండల కేంద్రంలో వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం ఉమ్మడి మండలంలో పనిచేస్తున్నటువంటి 53 మంది వీవోఎ లకు డ్రెస్ కోడ్ అందించడం హర్షించదగ్గ విషయం అంతేకాకుండా 23 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రాజకీయ నాయకులు కూడా వివోఏలని గుర్తించలేదని ఆమె కొనియాడారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు.వివో ఏ శాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంద్ర క్రాంతి పదంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి ఉద్యోగులమైన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ 50000 నుండి 20 లక్షల వరకు రుణం కట్టించగలిగే స్థాయికి తీసుకువచ్చిన మేము వివోఏలకి ప్రభుత్వం నుండి ఎలాంటి ఉపాధి కలగలేదని

1)రాష్ట్ర ప్రభుత్వం వివోఏలను గుర్తించి 20వేల వేతనం చెల్లించాలని , వివోఏ వేతనం నేరుగా వివో ఏ ఖాతాలోనే వేసే విధంగా చూడాలి

2) ఐకెపిలో పనిచేస్తున్న వివో లకి రాష్ట్రవ్యాప్తంగా ఒక డ్రెస్ కోడ్, ఒక ఐడెంటి కార్డు ను ప్రభుత్వం అందించే విధంగా చూడాలి

3) స్వయం సహాయక సంఘాలు చెల్లించిన అభయాస్తం రూపాయలను తిరిగి ప్రభుత్వం మహిళలకే అందించాలని

4) వివో ఎల్ కి భద్రత కల్పించాలని వివోఏ అకాల మరణం చెందినట్లయితే ఐదు లక్షలు చెల్లించాలని

5) వివో ఏ కుటుంబంలో ఆరోగ్యరీత్యా ఇన్సూరెన్స్ పదిలక్షల వరకు ప్రభుత్వం అందించాలని

6) గత పది సంవత్సరాల నుండి బకాయిలుగా ఉన్న పావుల వడ్డీలను చెల్లించాలని

7) శ్రీనిధి వడ్డీ లేని రుణాలు చెల్లించే విధంగా చూడాలి

ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని కోరారు, అంతేకాకుండా 20 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి వివో లను గుర్తించిన ఒకే ఒక సంస్థ అది సమ్మిగౌడ్ ఫౌండేషన్ అసోసియేషన్ అని గుర్తించక తప్పదు ఇప్పటివరకు ఎవరైనా ఏ ప్రభుత్వమైనా శ్రమదోపిడి తప్ప గుర్తించి ప్రోత్సాహం ఇచ్చిన చరిత్ర లేదని కొనియాడారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్. వ్యవస్థాపక అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ కు. వివో ఎ లు అందరం రుణపడి ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో
మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, పద్మశాలి కేసముద్రం మండల అధ్యక్షులు సామల నరసయ్య , తేరాల భద్రం, వివోఎ
మాజీ జిల్లా అధ్యక్షురాలు కొమ్మాల కళావతి ,సాధికారిక మండల సమైక్య మండల కోశాధికారి వచ్చాల సాంబయ్య గౌడ్ , శాగంటి శ్రీనివాస్ , వీరితోపాటు కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాల వివోఏలు 60 మంది పాల్గొన్నారు



# ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న

### మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్





/హన్మకొండ
వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా పర్యటనలో ఉన్న మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బుధవారం రోజు ఉదయం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్వర్యంలో ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయనికి విచ్చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్ కు దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి,దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ఆదిశంకరులను,వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజానంతరం శివరాజ్ సింగ్ చౌహాన్ కు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి ఈఓ శేశుభారతి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ప్రభారీ డా.వి.మురళీధర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,మార్తినేని ధర్మారావు,కొండేటి శ్రీధర్,విజయచందర్ రెడ్డి,జిల్లా బిజెపి నాయకులు కొలను సంతోష్ రెడ్డి,గుజ్జుల మహేందర్ రెడ్డి,రావుల కిషన్,తీగల భరత్ గౌడ్,తోపుచేర్ల మధుసుధాన్ రావు,కనుకుంట్ల రంజిత్,వీసం రమణ రెడ్డి,నిఖిల్ రావు తదితరులు వున్నారు.

# సోల్తి కిరణ్ గౌడ్ (కేయూ) కు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

### బీ సీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధగాని మధు గౌడ్




/హన్మకొండ.
కాకతీయ యూనివర్సిటీ బీ.సీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధగాని మధు గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకులు బీసీ నేత తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోల్తి.కిరణ్ గౌడ్ కాంగ్రెస్ వాదిగా గత నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల ఉద్యోగుల రైతుల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ అందరికీ అండదండగా ఉంటూ అందరి సమస్యల్లో ముందుండి పోరాటం చేసి అందరి సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను నిరుద్యోగులను ఉద్యోగస్తులను వివిధ సంఘాలను ఏకం చేసి పరకాల శాసనసభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్ ఆశించి పార్టీ నిర్ణయం మేరకు టిక్కెట్ వదులుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన సోల్తి కిరణ్ గౌడ్ కు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నామినేటెడ్ పోస్ట్ రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుకుంటున్నాం అని కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమం లో తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బీ.సీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధగాని మధు గౌడ్ ,విద్యార్థులు అన్వేష్, మహేందర్,నవీన్,సాయి,శేషి, శాంసన్,వెంకటేష్,బాలు, శ్రీకాంత్,రాహుల్ తదితరులు పాల్గొనడం జరిగింది




## అంబానీతో పోటీపడి...

**ఆడంబరాలతో డీలా పడి...!!**

ఇటీవల కాలంలో భార్యకు వేధింపులు, ఇటు తల్లిదండ్రుల్ని వేధింపులకు గురిచేసిన రేమాండ్ గ్రూప్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సింఘానియా వార్తల్లోకెక్కారు.తాజాగా ఐటీ శాఖకు రూ.328 కోట్ల భారీ మొత్తంలో జరిమానా చెల్లించి చర్చాంశనీయంగా మారారు.అంబానీతో పోటీ పడి ప్రపంచంలోనే రెండో విలాసవంతమైన భవనం, సౌత్ ముంబైలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ఇల్లు ఆంటిలియా (రూ.12వేల కోట్లు).

ముఖేష్ అంబానీతో పోటీ పడ్డ గౌతమ్ సింఘానియా అదే ప్రాంతంలో రూ.6 వేల కోట్లతో రెండో అతి పెద్ద ఇల్లు (జేకే హౌస్)ను నిర్మించారు. అయితే ఆ ఇంటిని మ్యూజియంలా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అడ్డంగా దొరికిపోయారు. చివరికి వందల కోట్లలో భారీ మొత్తంలో పన్ను చెల్లించాల్సి వచ్చింది. ఇంతకి ఆయన ఏం చేసినట్లు.



## గడువులోగా ఇన్వెస్ట్‌మెంట్ ప్రూఫ్స్ సబ్మిట్ చేయకపోతే ఏమవుతుందో తెలుసా..?




ఆదాయ పన్ను బాధ్యతలను సకాలంలో పూర్తి చేయకపోయినా, అవగాహనతో వ్యవహరించకపోయినా పెనాల్టీలు, సమస్యలు భరించాల్సి వస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం త్వరలోనే ముగియనుంది.ఈ క్రమంలో ఉద్యోగులు తమ పెట్టుబడులకు సంబంధించిన రుజువులను పని చేస్తున్న కంపెనీలకు సమర్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ ప్రూఫ్స్ అందించడం చాలా కీలకం. ఎందుకంటే..

శాలరీ నుంచి ఎంత పన్ను డిడక్ట్ చేయాలనేదానిపై ప్రభావం చూపుతుంది, దీన్ని ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్అంటారు.ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో, మీ ప్రణాళికాబద్ధమైన పెట్టుబడుల(%శ్రీఖఅఅవఎ ×అజవర్ఎవత్ం%) గురించి మీ కంపెనీకి తెలియజేయండి. మొదటి మూడు త్రైమాసికాల్లో మీ శాలరీ నుంచి ఎంత ట్యాక్స్ డిడక్ట్ చేయాలనేది నిర్ణయించడానికి కంపెనీ ఈ సమాచారాన్ని ఉపయోగిస్తుంది. జనవరి నుంచి మార్చి వరకు, ఈ పెట్టుబడులకు సంబంధించిన రుజువులను కంపెనీకి చూపించాలి. ఇన్వెస్ట్‌మెంట్ ప్రూఫ్స్ సబ్మిట్ చేయకపోతే?మీరు ఈ రుజువులను సకాలంలో కంపెనీకి అందించకుంటే లేదా మీ పెట్టుబడులు ఫిబ్రవరి లేదా మార్చిలో చేయబోతుంటే, మీరు మరింత పన్ను చెల్లించవలసి ఉంటుంది. %ూఖవీ% గ్లోబల్‌కు చెందిన హెడ్ ఆఫ్ ట్యాక్స్ మార్కెట్ యాషు సెహగల్ 'బిజినెస్ టుడే'తో మాట్లాడుతూ.. మీ ఇన్వెస్ట్‌మెంట్‌లు సంవత్సరం తర్వాత ఉంటే, ఈ రుజువులను సమర్పించడానికి మీ కంపెనీని రెండో అవకాశం కోసం అడగమని సూచిస్తున్నారు

మీరు వాటిని సకాలంలో సమర్పించకుంటే, మీ కంపెనీ ఎక్కువ ట్యాక్స్ డిడక్ట్ చేయాల్సి ఉంటుంది.ఈ రుజువులను చూపించడానికి కంపెనీలు సాధారణంగా మీకు మార్చి 31 వరకు గడువు ఇస్తున్నాయని నాంగియా అండర్సన్ ఇండియా, పార్ట్‌నర్ నీరజ్ అగర్వాలా వివరించారు. మార్చిలో డిడక్ట్ చేసే ట్యాక్స్ మీరు సమర్పించే రుజువులపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని సబ్మిట్ చేయకపోతే, మార్చిలో ఎక్కువ ట్యాక్స్ డిడక్ట్ అయ్యే అవకాశం ఉంది. మార్చి 31 తర్వాత చేసిన ఏవైనా ఖర్చులు లేదా పెట్టుబడులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిడక్షన్స్ కిందకు రావు. కాబట్టి పెట్టుబడులను ముందుగానే ప్లాన్ చేయడం మంచిది.

# 14 వేలకే లెనోవా? కొత్త ట్యాబ్.. ఫీచర్లివే..!

ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ లెనోవా 'కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో 2024 ను ప్రారంభించింది.

లెనోవా ట్యాబ్ ఎమ్10 కు వచ్చిన ఆదరణతో అదే సిరీస్‌లో కొత్త ట్యాబ్‌ను లాంచ్ చేసింది. లెనోవా ట్యాబ్ ఎమ్11 పేరిట దీన్ని ఆవిష్కరించింది. రెండు ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లు, నాలుగు సంవత్సరాల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు అందిస్తున్నట్లు లెనోవా ప్రకటించింది.లెనోవా ట్యాబ్ ఎమ్11 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.14,900గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం128జీబీ వేరియంట్ ధరను మాత్రం వెల్లడించలేదు. లునా గ్రే, సిఫోమ్ గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉండనుంది. ఏప్రిల్ నుంచి అమెరికాలో విక్రయాలు ప్రారంభం కానున్నాయని కంపెనీ తెలిపింది. భారత్‌లోకి ఎప్పుడు తీసుకొస్తారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

మోదీ దేశ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రధాని: ముకేశ్ అంబానీఆండ్రాయిడ్ 13తో ఈ ట్యాబ్ పనిచేస్తుంది. మీడియాటెక్ హీలియో జీ88 ప్రాసెసర్ ఉపయోగించారు. 90 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో 11 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఐపీఎస్ ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇస్తున్నారు. వెనుకవైపు 13 ఎంపీ రియర్ కెమెరా, ముందుభాగంలో 8 ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు. 7,040 బ్యాటరీతో వచ్చే ఈ ట్యాబ్ 15ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. మైక్రో ఎస్‌డీ కార్డ్ ద్వారా స్టోరేజీని 1 టీబీ వరకు పెంచుకోవచ్చని కంపెనీ తెలిపింది.

లెనోవా కొత్త ట్యాబ్‌లో మల్టీ టాస్కింగ్‌కు సదుపాయం ఉంది. ఒకే సమయంలో సినిమా చూడొచ్చు అలాగే నోట్స్ రాసుకోవచ్చు. ఈ ట్యాబ్ 'లెనోవా పెన్'కు సపోర్ట్ చేస్తుంది. అయితే పెన్ మాత్రం విడిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. 3.5%ఎఎ% జాక్, బ్యూటూత్ %జ%5.1, యూఎస్‌బీ టైప్-సి పోర్ట్ వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయి.






# నాకే గనుక ఇలాంటి సపోర్టు ఉంటే..

## కోహ్లి, రోహిత్ రీఎంట్రీపై డివిలియర్స్

అంతర్జాతీయ టీ20లలో టీమిండియా స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ పునరాగమనంపై సౌతాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ స్పందించాడు.టీ20 ప్రపంచకప్-2024కు ముందు వారిద్దరిని జట్టులోకి రప్పించి మంచి పని చేశారంటూ సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థించాడు.ఐసీసీ టోర్నీలలో ఇలాంటి సీనియర్ స్టార్లను ఆడించడం వల్ల జట్టుకు మేలు చేకూరుతుందని ఏబీడీ అభిప్రాయపడ్డాడు. వీరిద్దరి రాకతో యువ క్రికెటర్లు మరి కొంతకాలం వేచి చూడక తప్పదని.. అయితే.. జట్టు ప్రయోజనాల దృష్ట్యా మేనేజ్‌మెంట్ కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోవడం సహజమేనని పేర్కొన్నాడు.సెమీస్‌లో నిష్క్రమణ.. అనేక మార్పులు

కాగా టీ20 ప్రపంచకప్-2022 సెమీస్‌లోనే టీమిండియా నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టు వైఫల్యంపై తీవ్రంగా స్పందించిన బీసీసీఐ ప్రక్షాళన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సెలక్షన్ కమిటీని రద్దు చేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.ఈ క్రమంలో అనేక తర్జనభర్జనల అనంతరం మరోసారి చేతన్ శర్మకే చీఫ్ సెలక్టర్ బాధ్యతలు అప్పగించిన బీసీసీఐ.. టీమిండియా ఆటగాళ్లపై అతడి వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వేటు వేసింది. చర్చోపర్చల అనంతరం భారత మాజీ బౌలర్ అజిత్ అగార్కర్‌ను సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా నియమించింది.అప్పటి నుంచే రోహిత్, కోహ్లి దూరంసెలక్టర్ల సంగతి ఇలా ఉంటే.. ఈ టోర్నీ ముగిసిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి మళ్లీ ఇంతవరకు టీమిండియా తరఫున ఒక్క టీ20 కూడా ఆడలేదు. ఈ క్రమంలో 14 నెలల సుదీర్ఘ విరామం తర్వాత అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్ సందర్భంగా రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

# ఐపీఎల్-2024 ముహూర్తం ఖరారు..

## ఆరోజే ఆరంభం.. వేదిక?!




ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ ఆరంభానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన ఈ క్యాష్ రిచ్ లీగ్ మార్చి 22న మొదలుకానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.అదే విధంగా.. ఈసారి కూడా మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.కాగా దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ పదిహేడో ఎడిషన్ వేదికపై క్రీడా వర్గాల్లో గత కొంతకాలంగా చర్చ నడుస్తోంది. 2009 మాదిరి మ్యాచ్‌లన్నిటినీ విదేశంలో నిర్వహిస్తారా లేదంటే 2014 మాదిరి మొదటి సగం మ్యాచ్‌లను బయట పూర్తి చేసి స్వదేశంలో లాంఛనం పూర్తి చేస్తారా అన్న సందిగ్ధం నెలకొంది.

విదేశాలకు తరలిస్తారా?

ఈ విషయంపై బీసీసీఐ అధికారి ఒకరు స్పందించారు. వార్తా సంస్థ ఏఎన్ఐతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ టోర్నమెంట్ వేదికను విదేశాలకు తరలిస్తారన్న సందేహాలే వద్దు.ఈసారి అలాంటిదేమీ ఉండదు. సహేతుకమైన కారణాలు చూపుతూ ఏదైనా రాష్ట్రం మ్యాచ్ నిర్వహించలేమని చెబితే.. సదరు మ్యాచ్ వేదికను మరో రాష్ట్రానికి మార్చాలని భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. తద్వారా ఐపీఎల్-2024ను భారత్‌లోనే నిర్వహిస్తామనే సంకేతాలు ఇచ్చారు.అప్పుడు అలా జరిగింది కాగా ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ రెండో ఎడిషన్(2009)ను సౌతాఫ్రికాలో నిర్వహించగా.. ఏడో సీజన్(2014)లోని మొదటి సగం మ్యాచ్‌లకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆతిథ్యం ఇచ్చింది.అదే విధంగా.. 2019లో తొలి 19 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను తొలుత విడుదల చేసిన ఐపీఎల్ పాలక మండలి.. ఎన్నికల నగారా మోగిన తర్వాత మిగతా మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించింది. అప్పుడు మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే నిర్వహించింది. ఇదిలా ఉంటే.. ఐపీఎల్ పది ఫ్రాంఛైజీలు ఇప్పటికే తమ జట్లను ఖరారు చేసుకున్నాయి. కాగా గత సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

# వార్నర్ 'గ్రేట్' క్రికెటర్ కాదు..



ఆస్ట్రేలియా వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ గురించి ఆ జట్టు మాజీ కోచ్ జాన్ బుకానన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వార్నర్ మెరుగైన బ్యాటరేనని..అయితే, అంత గొప్ప ఆటగాడేమీ కాదని అన్నాడు. ఆసీస్ గ్రేట్ అన్న జాబితాలో అతడికి చోటు దక్కే ప్రసక్తే లేదన్నాడు.కాగా ఆసీస్ ఓపెనర్‌గా ఎన్నో రికార్డులు సాధించిన వార్నర్ ఇటీవలే టెస్టు క్రికెట్ నుంచి రిటైరయ్యాడు. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో సంప్రదాయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. వన్డేల నుంచి కూడా తప్పుకొంటున్నట్లు ప్రకటించిన అతడు ఇకపై టీ20లకు మాత్రమే పరిమితం కానున్నాడు.ఈ నేపథ్యంలో ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతున్న సందర్భంగా ఆసీస్ మాజీ కోచ్ జాన్ బుకానన్‌కు వార్నర్‌ను 'గ్రేట్' అనొచ్చా అనే ప్రశ్న ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "లేదు.. నేనైతే అలా అనుకోవడం లేదు. తన కెరీర్ ఆసాంతం అతడు అద్భుతంగా ఆడాడు.వందకు పైగా టెస్టులు ఆడిన అనుభవం అతడికి ఉంది. 8 వేలకు పైగా పరుగులు సాధించాడు. 160కి పైగా వన్డేలు, 100 వరకు టీ20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో అతడి బ్యాటింగ్ సగటు కూడా బాగానే ఉంది. స్ట్రైక్ రేటు కూడా బాగుంది. ప్రదర్శనపరంగా అతడు మెరుగైన స్థానంలో ఉన్నాడు.

# హాయ్ నాన్నా సినిమా చూసిన జాన్వీ



మృణాల్ ఠాకూర్ నటనకు ఫిదా దేవర' తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా 'హాయ్ నాన్న' సినిమాపై స్పందించింది. రీసెంట్‌గా 'హాయ్ నాన్న' చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా నంటూ ఆమె చెప్పు కొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచురల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పు కొచ్చింది.నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మనుసుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్పగా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్ స్పందిస్తూ... 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి ఆదరణను చూరగొంటోంది.






# హిందీ నేర్చుకోవద్దని ఎవరూ అనలేదు

## మెర్రీ క్రిస్మస్ చిత్ర ప్రమోషన్‌లో విజయ్ సేతుపతి

రాష్ట్రంలో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్ప లేదని, బలవంతంగా రుద్దవద్దని మాత్రమే అంటున్నారని నటుడు 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి అన్నారు. ఆయన హీరోగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన హిందీ లాంగ్వేజ్‌పై జరుగుతున్న కాంట్రవర్సీపై మాట్లాడారు. నాకు కొంతమేర మాత్రమే హిందీలో మాట్లాడటం తెలుసు. ఐదు హిందీ చిత్రాల్లో నటించా. తమిళనాడులో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్పడం లేదు. బలవంతంగా రుద్దవద్దని మాత్రమే చెబుతున్నారు. ఇక్కడ అనేక మంది హిందీని అభ్యసిస్తున్నారు. వీరిపై ఎవరి ఒత్తిడి లేదు. ఈ విషయం గురించి మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గతంలో వివరించారు. ఇక్కడ ఈ ప్రశ్న అసందర్భం. ఓటీటీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత భాషా సరిహద్దులను అభిమానులు చూడటం లేదు. నా కుమారుడు సూర్య హీరోగా పరిచయమవుతూ నటిస్తున్న తొలి చిత్రం 'ఫీనిక్స్'. మా గురించి బయట చెప్పుకోవద్దని మేం నిర్ణయం తీసుకున్నాం. అందుకే నా కుమారుడి చిత్ర ప్రారంభోత్సవ పూజకు వెళ్లలేదని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. విజయ్ సేతుపతి, బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ జంటగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రానికి శ్రీరామ్ రాఘవన్ దర్శకుడు. టీను ఆనంద్, సంజయ్‌కపూర్, వినయ్ పాథక్, ప్రతిమా ఖన్నన్, రాధికా ఆప్టే, అశ్విన్ ఖల్సేకర్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. రమేష్ తారణి, సంజయ్ రౌత్రే, జయ తారణి, కెవల్ గార్గ్ నిర్మాతలు. ఈనెల 12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమిళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.






# ఫిబ్రవరిలోనే ? భైరవకోన విడుదల

టాలీవుడ్ సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. వర్ష బొల్లమ్మ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఇదే సమయంలో రజినీకాంత్ నటించిన లాల్ సలామ్, రవితేజ నటించిన ఈగల్ సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో సందీప్ కిషన్ సినిమా విడుదల ఆలస్యమవుతుందంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ ఊరు పేరు భైరవకోన అనుకున్న సమయానికే విడుదలవుతుందంటూ క్లారిటీ ఇచ్చేశాడు సందీప్ కిషన్. పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాడు సందీప్ కిషన్. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. విడుదలకు ముందే ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. మ్యూజిక్ లవర్స్ మనసు దోచేస్తోంది. ఈ ఒక్క సాంగ్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది.

# గుంటూరులో మహేశ్ బాబు ఎమోషనల్



మహేష్ బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో జరిన సందర్భంగా నటుడు మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి కృష్ణ ఉండివుంటే సినిమా మంచిచెడుతు చెప్పేవారని..ఇప్పుడు ఆయన లేనందున మీరే ఇక అంతా చూసుకోవాలని అంటూ అబిమానులను వేడుకున్నారు. ఈ వేడుకకు వేలాదిమంది మహేష్ బాబు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకని జయప్రదం చేశారు. ఇదే వేడుకలో మహేష్ బాబు చాలా భావోద్వేగానికి కూడా గురయ్యారు. ఈ 'గుంటూరు కారం' సినిమా మొదలుపెట్టిన తరువాత మహేష్ బాబు తన తండ్రి అయిన సూపర్ స్టార్ కృష్ణ గారిని పోగొట్టుకున్నారు. అంతకు ముందు తల్లి ఇందిరాదేవిని కూడా పోగొట్టుకున్నారు. ఇలా తల్లిదండ్రులను ఒకే ఏడాది పోగొట్టుకొని వున్న బాధలో ఈ 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ చేశారు.మధ్యలో కూడా ఎన్నో అవాంతరాలు, ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వచ్చినా సినిమా షూటింగ్ మాత్రం ఆగకుండా, జనవరి 12న విడుదల చేస్తున్నాం అని ఆ తేదీకే అనుకొని నిరంతరం పని చేశారు.

# మహేశ్‌తో సినిమా మాజగా ఉంటుంది

ప్రీరిలీజ్ ఈవెంట్లో్ఓ త్రివిక్రమ్ శ్రీనివాస్




సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడోసారి తెరకెక్కిన చిత్రం 'గుంటూరు కారం' పై భారీగా అంచనాలున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక నిమిత్తం గుంటూరు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఈ సినిమా పేరు 'గుంటూరు కారం'. రమణగాడు మీ వాడు, మనందరి వాడు. అందుకని మీ అందరి మధ్యలో ఈ ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. చాలారోజుల షూటింగ్ తర్వాత విపరీతంగా అలిసిపోయి కూడా మీ అందరినీ కలవడం కోసం గుంటూరుకి వచ్చారు. రెండో కారణం.. సూపర్ స్టార్ కృష్ణ గారు తెలుగు సినిమాలో విడదీయలేని ఒక అంతర్భాగం. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషితో నేను సినిమా చేయలేదు కానీ, ఆయన నటించిన ఒక సినిమాకి పోసానిగారి దగ్గర అసిస్టెంట్ రైటర్‌గా పనిచేశాను. ఆయనతో డైరెక్ట్‌గా పరిచయం కలిగినటువంటి సందర్భం అదొక్కటి మాత్రమే. ఆ తర్వాత నేను 'అతడు, ఖలేజా' సినిమాలు తీసినప్పుడు ఆయనతో మాట్లాడటం, ఆయనతో గడిపిన ప్రతిక్షణం కూడా నాకు చాలా చాలా అపూర్వమైనది, అమూల్యమైనది. అంత గొప్ప మనిషికి పుట్టినటువంటి మహేష్‌గారు ఇంకెంత అదృష్టవంతుడు అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. ఒక్క సినిమాకి వందశాతం పని చేయాలంటే.. రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారా అంటే అది మహేష్ గారు. ఇది చెప్పడంలో మాత్రం తెలుగు ఇండస్ట్రీలో ఎవ్వరూ కూడా వెనక్కి తిరిగి చూడరు. నేను 'అతడు' సినిమాకి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో, 'ఖలేజా'కి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో ఈరోజు కూడా ఆయన అలాగే ఉన్నారు. పాతిక సంవత్సరాలైంది అంటున్నారు కానీ, నాకు మాత్రం నిన్న మొన్న పరిచయమైన హీరోలాగే కనిపిస్తున్నారు. చూడటానికి అంత యంగ్‌గా ఉన్నారు. ఆయనకు మరిన్ని వసంతాలు ఉండాలని, కృష్ణగారి తరపున మీరందరూ ఆయన వెనక ఉండాలని, ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. ఈ సంక్రాంతిని చాలా గొప్పగా జరుపుకుందాం.